# బాపు

## రేఖా చిత్రాలతో

## అలనాటి ఆహ్లాదకర కథలు

## (1957 - 1968)

### కథకులు - 113 :: కథలు - 160

### ఉజ్జాయింపుగా 600-700 పేజీలు

### 1/4 డెమీ సైజులో పూర్తి కాలికో హార్డ్‌బౌండ్ :: వెల : ????

**ఈ** బృహత్ కథాసంకలనం తయారీలో ఉంది. గత యాభై ఏళ్లుగా జాగ్రత్త చేసుకున్న నాకు నచ్చిన కథల నుంచి బాపు బొమ్మలతో ప్రచురింపబడిన కథలతో ఈ కథాసంకలనం తయారుచేయబడుతోంది. వీటిలో సింహ భాగం ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడినవి కాగా మచ్చుకి ఆనాటి మిగతా పత్రికల నుంచి కూడా ఓ పది కథలు ఉంటవి.

ఈ కథాసంకలనానికి లభించే ఆదరణను బట్టి ఆ తర్వాత ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక నుంచి సింహ భాగం కథలతో (బాపు బొమ్మలతో) మరో కథాసంకలనం రూపొందించే ఆలోచన కూడా ఉంది.

ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని ఈ క్రింది కథలలో కొన్ని పంక్తులు అస్పష్టంగా ఉన్న కారణంగా వీటిని జాగ్రత్త చేసుకున్న వారెవరైనా ఉంటే ఆ వివరం తెలియ పరచవలసిందిగా కోరడమైనది :

- పట్టుబడిన దొంగ : 'భూపతి' : 19-4-1961
- క్రికెట్టూ - క్రీగంటి చూపులూ : ఆర్.యం. చిదంబరం : 31-5-1961
- జడ్జీగారి తర్పు : 'సాగరశ్రీ' : 7-6-1961
- తరహా మడిసి : 'ధరణి' : 21-6-1961
- స్వర్ణలత : మధురాంతకం దొరస్వామి : 21-6-1961
- హంసగమన : జె. రామచంద్రమూర్తి : 5-7-1961
- అల్పజీవి : ఆదివిష్ణు : 30-8-1961
- అనుకున్నదీ - అయినదీ : దర్భా భాస్కరం : 1-11-1961
- మాండ్యూకోపనిషత్తు : 'మృదంగ' : 21-9-1960
- మల్లెలు - మిథునరాశి : వై.వి.రామారావు : 27-6-1961
- జనస్థానం : 'వాసిష్ఠ' : 27-3-1963

(ఈ కథ ఆంధ్రపభ సచిత్ర వార పత్రికలోనిది)

- 'రచన' శాయి (సంచాలకుడు)

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 12. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 13. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 15. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 16. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 22. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 26. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 80-00 | రు.70-00 |
| 29. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 30. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 31. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | ... | రు. 150-00 | రు. 130-00 |
| 32. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 34. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 35. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 36. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 37. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 120-00 | రు. 100-00 |
| 39. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | ... | రు. 120-00 | రు. 100-00 |
| 40. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 41. | **ఒకే ఒక్క మిథునం** *(1/4 డెమిసైజు)(10 కాపీలు)* | శ్రీరమణ | ... | రు. 400-00 | రు. 300-00 |
| 42. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 150-00 | రు. 130-00 |
| 43. | **కథావాహిని - 2012** | 22 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 44. | **కుజుడి కోసం** *(నాలుగో సహస్రాబ్ది నవల)* | డా. చిత్తర్వు మధు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 45. | **అగ్రహారం కథలు** | వేదుల సుభద్ర | ... | రు. 200-00 | రు. 180-00 |
| 46. | **మన ప్రాచీన చరిత్ర - ఒక కొత్త చూపు** | కవన శర్మ | ... | రు. 70-00 | రు. 60-00 |
| 47. | **హంతకత్రయం** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 180-00 | రు. 160-00 |
| 48. | **రామకాండం** *(1/4 డెమి సైజు)* | కవన శర్మ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 49. | **అజ్ఞాత శత్రువు** *(నాలుగు నవలలు)* | దాసరి సుబ్రహ్మణ్యం | ... | రు. 180-00 | రు. 160-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్ముకు తోడు రిజిష్టర్డు పోస్టు ఖర్చు నిమిత్తం రూ.17/- అదనంగా జతచేసి ఎమ్.ఓ/ మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి కోరిన పుస్తకాలను రిజిష్టర్డు పోస్టులో పంపగలము. **V.P.P.** పద్ధతి లేదు.

DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్
"యద్దనపూడి వారి ఇల్లు"
ఇం.నెం. 1-9-286/2/P - (విద్యానగర్ సుడు వద్ద)
విద్యానగర్ :: హైదరాబాద్ - 500044

సంపుటి:12
సంచిక : 10
జనవరి : 2013

242

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : సంక్రాంతి సంబరాలు (ఆంధ్ర సచిత్ర వార పత్రిక : 12-1-1962) :: చిత్రకారుడు : బాపు (1962)



చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్:(ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*



సంపాదకీయం..... 5

## కథలు

ఆహ్లాదకర కథ : ఉత్తరం
- పి.వి.ఎస్.రావు 26

ఆహ్లాదకర కథల పోటీలో బహుమతి పొందిన కథ
కొసమెరుపు- ఇంద్రగంటి శ్రీనివాశాస్త్రి 36

కథాపీఠం కథ : చెమ్మగిల్లిన నేల
- యం. రమేష్ కుమార్ 44

కథాపీఠం కథ : ఆలంబన
- తేజోమూర్తుల ప్రకాశరావు 57

అమతర్మధనం - దీప్తి కనుపర్తి 66

సభాపర్వం - అల్లూరి గౌరిలక్ష్మి 60

కల కరిగింది - వియోగి 69

ఆహ్లాదకర కథ : హృదయలాస్యం
- రంగధామ్ 74

## సీరియల్ రచనలు

శత్రుదేవోభవ - వసుంధర 11

బీనాదేవీయం
- బీనాదేవి 50

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 90

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 93

## శీర్షికలు

ఉత్తర రచన 6

పజిలింగ్ పజిల్ – 242
నిర్వహణ : సుధామ 8

అమృతవర్షిణి – డా॥ కె.వి.రమణ 43

సాహితీ వైద్యం
– వసుంధర 83

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు


**వచ్చే సంచికలో .....**
**ప్రత్యేక రచన : గురజాడ : డి. వెంకట్రామయ్య**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

***సంపాదకుడు***
**వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

# బాపు రేఖాచిత్రాలతో అలనాటి ఆహ్లాదకర కథలు

పంతొమ్మిది వందల యాభైలకు ముందు తెలుగు కథ కొంత గ్రాంధిక పరిమళంతో నిండి ఉండేది. కథావస్తువులు సైతం గాంభీర్యత సంతరించుకొని ఉండేవి.

ఆనాడు బహుళ ప్రాచుర్యంలో ఉన్న భారతి, ఆంధ్ర వార పత్రిక, ఆంధ్రప్రభ వారపత్రిక, కృష్ణాపత్రిక, జ్యోతి, ఆనందవాణి, చిత్రగుప్త మొదలైన పత్రికలలో కథలు కొంచెం గంభీరంగానే ఉండేవి.

1956 ప్రాంతాలలో ఆంధ్రపత్రిక – సచిత్ర వార పత్రికలో శ్రీ నండూరి రామమోహనరావు, శ్రీ ముళ్లపూడి వెంకట రమణ గారలు సంపాదక శాఖలో చేరిన మీదట ఆ వరవడిలో మెల మెల్లగా మార్పు చోటుచేసుకోసాగింది. ఆ మార్పుకు శ్రీకారం చుట్టింది 28–11–1956 సంచికలో ప్రారంభమైన శ్రీ ముళ్లపూడి వెంకట రమణగారి *"బుడుగు! చిచ్చుల పిడుగు!"* (బొమ్మల సీరియల్). మార్పును పిల్లలు త్వరగా స్వీకరిస్తారన్న ఉద్దేశ్యంతో హాస్యభరితమైన ఈ నవల రాశారేమోననిపిస్తుంది. ఏదేమైనా ఆధునికాంధ్ర సాహిత్యంలో బుడుగు సృష్టించిన ప్రభంజనం ఈనాటికీ అప్రతిహతంగా సాగిపోతూనే ఉంది గదా!

1957 మేలో రెండు సంచికలలో ప్రచురింపబడిన శ్రీ ముళ్లపూడి వెంకట రమణగారి 'ఏకలవ్యుడు' కథ ఆధునిక కథావీధిలో అత్యంత ఆహ్లాదకరమైన కథలకు ఒరవడి పెట్టిందని నిస్సందేహంగా చెప్పవచ్చును. 1950 నుంచీ 'పత్రిక'లో వచ్చిన కథలను చదివిన మీదట ఏర్పడిన అభిప్రాయం ఇది!

1957–60ల దాకా 'పత్రిక'లో కొంచెం సీరియస్ కథలే వచ్చినా ప్లెజంట్‌గా చదివించేవి. ఆ రోజుల్లోనే అటు సీరియస్ కథలతోపాటు సరదా కథలనూ జోడు గుర్రాల్లా జనం మీదికి వదిలేవారు. ఆ తర్వాతర్వాత ఆహ్లాదకర కథల జోరు ఊపందుకుని కుర్రకారును వెర్రెత్తించేయి. ఆ రోజుల్లో 'అమ్మాయి – అబ్బాయి' కథలే ఆహ్లాదకర కథలనుకునే వాళ్లం! బహుశః అందుకు ముఖ్య కారణం బాపుగారు అత్యద్భుతమైన రేఖాచిత్రాలతో ఆ కథలకు రచయితలు ఊహించని సొబగులు అద్దడం కావచ్చున్నది కాదనలేని సత్యం!

ఆ కథకులు కూడా కుర్రతనం నుంచి యవ్వనకారులుగా మారుతున్నవారన్న అనుమానమూ ఉండేది. తర్వాతి కాలంలో అలాంటి కొందరు కథకులతో పరిచయాలైనతర్వాత ఆ అనుమానం నిజమేనని తెలిసిపోయింది.

కొంచెం పరిణతి చెందిన తర్వాత ఆ రోజుల్లో వచ్చిన కొన్ని కొన్ని సీరియస్ కథలు కూడా ఆహ్లాదకరమైనవే అని తెలిసొచ్చింది. ఒక సమస్యనిగానీ, వివాదాన్నిగానీ, సమాజంలోని రుగ్మతనుగానీ కథలో సీరియస్‌గా చెప్తూనే దానికి సజావైన పరిష్కారం చెప్పిన ముగింపు వల్ల మనసు ఆహ్లాదభరితమయ్యేది. ఆ విధంగా ఆహ్లాదకర కథల విస్తృతి అనంతమైందని అవగతమైంది.

అనుకోకుండా ఈ మధ్య అలాంటి కథలన్నింటినీ కలిపి ఒక సంకలనంగా వేస్తే బావుణ్ణనిపించింది. లేడికి లేచిందే పరుగన్నట్లు ఆ పని మొదలెట్టడం జరిగింది. ప్రతి పనికీ ఒక గిరి గీసుకోక తప్పదుగదా! అందుకే బాపుగారు రేఖాచిత్రాలు గీసిన ఆహ్లాదకర కథలతో మాత్రమే ఈ కథా సంకలనం తయారించడం! అదే మా గిరి!

వచ్చే సంచికలో ఈ కథాసంకలనం విడుదల గురించిన మరిన్ని వివరాలు అందంచగలమనుకుంటున్నాం!

242

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!




ఈ సంచికలో మల్లెల వాసనతో గుబాళించిన వ్యాసమున్నది. ఆణిముత్యంలా మెరిసిన కథ ఉన్నది. తళుక్కున మెరిసే మెరుపులా కార్టూన్లున్నవి. అడపాతడపా విందు భోజనాలలో వ్యంజనాలుగా మరికొన్ని శీర్షికలున్నాయి.

'మరు మల్లెలలో మామయ్య' 'రచన'కే మకుటాయమానం. సుగుణాలు ఎక్కువైనా, అక్కడక్కడ పంటి క్రింద రాళ్లు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఈ వ్యాసం సుగుణాత్మకంగా ఉన్నా, అచ్చటచ్చట స్వల్ప లోపాలు దృష్టి చుక్కల్లా ఉన్నాయి.

ఈ వ్యాసం చదివేటప్పుడు వివరాలలో, భాషా వినియోగంలో ఈ అతి ప్రభావం కనిపిస్తుంది. ప్రసిద్ధి పొందిన సాహితీ సంగీత విమర్శకులు విఏకేగారి ముద్ర సుగుణాలలోనూ, లోపాలలోనూ ప్రస్ఫుటమౌతుంది. వేణుగోపాల్ వ్యాసం చదువుతుంటేనే, వారు చెప్పకముందే ఇందులో విఏకేగారి ముద్ర ఉందని తెటతెల్లమౌతుంది.

'కాళిదాసు కవిత్వం కొంత, నా పైత్యం కొంత' అన్న రీతిని పోలికలు, వర్ణనలు, వివరాలు సాగాయి. ఘోస్ట్ రచయితలు అన్ని రంగాలలో ఉన్నారు. సినీరంగం దానికి అతీతం కాదు కదా! ప్రఖ్యాత కథకుడు పాలగుమ్మి పద్మరాజు – ఓ ప్రసిద్ధ నట నిర్మాత దర్శకునికి ఊతం, ప్రోత్సాహం – అని అందరకూ తెలిసినదే కదా! మరి సముద్రాల, మల్లాది సహచరులు. వారి సాంగత్యంలో, సన్నిహితత్వంలో ఒకరికొకరు సాయం అందించి ఉండవచ్చు. గ్రహించి ఉండవచ్చు. అంతమాత్రాన అది ఫలానా వారి కవిత్వమే (కాబోలు) అని నిర్ణయానికి రావడం సాహసోపేతం.

భాషాప్రయోగంలోనూ, భావవ్యక్తీకరణంలోనూ, వివరాల వివరణలోనూ కొంత సంయమనం పాటించి, కొంత నిగ్రహం చూపించి ఉంటే ఈ వ్యాసం చక్కని భావసుమాల మాల అయి ఉండేది. ఐతే ఇది చక్కని వ్యాసంలా, విమర్శనాత్మక పరిశోధనా పత్రంగా మారింది. అయినా అందం వీసంత తగ్గిందేమో కానీ భావ పరిమళం చెడలేదు.

దూరపు కొండలు నునుపని భ్రమ పడవద్దని 'ఏకానేకం' చక్కగా చెప్పింది.

చిన్న మనుషులలోనే పెద్ద మనసులుంటాయని 'కోణాలు' ఆవిష్కరించింది.

'రాజధాని పోకడ'లను వైవిధ్యంగా, హాస్యరసస్ఫోరకంతో వివరించారు.

బాపు, మల్లాది, సముద్రాల క్యారికేచర్లు, చంద్రగారి రాజకీయ కార్టూన్లు మెదడుకి మేత పెట్టాయి.

తెలంగాణా గురించిన సంపాదకీయం పలువురకు కనువిప్పు కలిగించేలా ఉంది.

– డా॥ శివభూషణం (కర్నూలు)

*(మీరు మెడికల్ డాక్టర్ అనుకొని మీ ఉత్తరాలను మెడికల్ షాపుకి తీసుకెళ్తే 'ఇంగ్లీషు అయితే ఏదో తిప్పలు పడగలంగానీ, తెలుగు కొరుకుడు పడదు' అని చేతులెత్తేశాడు షాపు అబ్బాయి. ఈ మీ ఉత్తరం సాహితీవైద్యానికి పంపిన కారణంగా వసుంధర గారు తంటాలు పడి, చేతనైనంతలో, యధాతధంగా రాసి పంపారు. అభిప్రాయ వ్యక్తీకరణ ఎంత ముఖ్యమో, దాన్ని చదివే వీలుగా రాయడమూ అంతే ముఖ్యమనుకుంటున్నాము. ఈ మాటలంటున్నది పత్రికలకు రాసేటప్పుడు సులభంగా చదువ వీలైన విధంగా రాస్తే ఉభయతారకంగా ఉంటుందని చెప్పడానికి మాత్రమే! ఇది కొందరు కథకులకు కూడా వర్తిస్తుందని మనవి!*

*మాకు తెలిసినంతవరకూ విఏకేగారికీ, తాతిరాజుగారికీ అంతగా పరిచయం ఉన్నట్లు లేదు. ఇక 'ముద్ర'ల కాస్కార*

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన), కవిగానే కన్నుమూస్తా (కవితలు) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. 'గుడి' నవల ఆధారంగా మంచి అభిరుచితో 'దేవస్థానం' చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. దాన్ని చూసిన ఓ మిత్రుడు 'సినిమా అంటూ తీస్తే ఇలాంటి సినిమానే తీయాలి' అన్నాడు. అదీ ఆ సినిమా స్థాయి!*

*ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. డిసెంబరు, 2012 'రచన'లో ప్రచురింపబడిన –* **డాలర్ సింహాద్రి : వి. నరసింహారెడ్డి ; తిరిగొచ్చిన బాల్యం : తాతిరాజు శ్రీజ్యోత్స్న** *– కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసే చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.*

– సంపాదకుడు

మెక్కడ? ఈ వ్యాసం చదివి వివికెగారు 'నాకు తోచనివి కూడా వేణుగోపాల్‌గారు స్పృశించారు – చాలా సంతోషమైంది' అన్న అర్థంలో ఫోన్‌లో చెప్పారు. అదీ సంగతి! – సం॥)

చాలా ఆనందించాను. ఎవరో సాహిత్యాభిమాని 'రచన' మొత్తమంతా చదివి ఒక్క నా రచనకే వెయ్యి నూట పదహార్లు ఇవ్వ 'బూను'కోవడం నాకు వరం. ఎంత చల్లటి వార్త!(శీతాకాలమే కావొచ్చు – ఇది మనసును చల్లబరిచేది).




'మరుమల్లెలలో మామయ్య మన మల్లాది రామయ్య' – నెట్‌లో చూసి చదివేద్దామని కొందరి తపన. మీరు నవంబర్, డిసెంబర్ సంచికలు రెండూ డిసెంబర్ అనే టాగ్ మీద నెట్‌లో పెట్టారు. అందువల్ల నవంబర్ సంచిక కొంతైనా అందుబాటులోకి రాలేదు. దయచేసి గమనించి నవంబర్ సంచిక నెట్‌లో (కొద్దిగా) లభ్యమయ్యేలా చేయండి.

వివికె వారు తన సహజ ధోరణిలో కొంత తికమక పెట్టారు – 'దృష్టి తోషం' అనేది కొత్త మాట. దృష్టి దోషం విన్నాం కానీ..' అంటూ ఎందరో సాగదీశారు. రెండు వైపులా పదునున్న రంగడి కత్తి మెరపులవి. సంతోషం – అనే మాట తోషానికి సం ఉపసర్గ చేర్చితే వచ్చిందని గుర్తుచేస్తేనే అర్థమైంది ఆ కొందరికి.

*– డా॥ తాతిరాజు వేణుగోపాల్ (పూణే)*

*(దానిక్కారణం చిన్న సాంకేతికపరమైన పొరపాటు. మీ ఉత్తరం అందిన రోజే సవరించడం జరిగింది. – సం॥)*

మీ రచనాభిమాని వ్రాయునది. మీ సహధర్మచారిణి వియోగానికి నా ప్రగాఢ సంతాపములు. ఇటువంటి క్లిష్ట సమయంలో కూడా పత్రికను సరి అయిన సమయంలో వెలువరించిన మీ ధీరత, నిబద్ధత ప్రశంసించదగినవి. నేను 1998 నుంచి 'రచన' పాఠకుడ్ని. 'రచన'లోని రచనల ప్రభావం నా వ్యక్తిత్వం మీద చాలా వుంది అని నా మిత్రులు అంటూ వుంటారు. అందుకు నేను సదా గర్వపడుతూ ఉంటాను. పుట్టిన ఊరికి (కాకినాడ), తెలుగు నేలకు దూరంగా ఉన్నా కూడా ప్రతీ నెలా క్రమం తప్పకుండా 'రచన' నన్ను పలకరిస్తూ పరవశింపజేస్తున్నది అంటే అది పూర్తిగా మీ కృషి మాత్రమేనని చెప్పక తప్పదు.

నాకు తెలిసి నా చందా కాలపరిమితి ముగిసిందని తలుస్తాను. అయినా మీరు 'రచన'ను సగౌరవంగా నాకు ఇంకా పంపిస్తున్నందుకు నిజంగా నేను ధన్యుణ్ణి. ఈ ఉత్తరంతోపాటు 100 సంచికలకుగాను చందాగా రూ. 2100/- మల్టీ-సిటీ చెక్కును పంపుతున్నాను. నా సవినయ విన్నపం ఏమిటంటే మాలాంటి చందాదారుల కాలపరిమి ముగిసే నెల ముందు దయచేసి ఆ విషయాన్ని ఉత్తరము మూలంగా తెల్పండి. దైనందిన వ్యవహారాల్లో పడి చాలా విషయాలను మరిచిపోయే మాకు మీ ఉత్తరం మూలంగా చందాను సరిఅయిన సమయంలో చెల్లించే వీలు కల్గుతుంది. ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించగలరని ఆశిస్తున్నాను. మీరు ఇలాగే 'రచన'ను ఏ మాత్రం వన్నె తగ్గకుండా పదికాలాలపాటు వెలువరించి తెలుగు భాష, భావనల వృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

మీ రచనాభిమాని

*– జి.యస్. సుబ్బారావు (సాట్నా – మ.ప్ర.)*

*(మీరు చెప్పినట్లు కొన్నేళ్లు చేయగలిగాము. కొన్నేళ్లుగా అది సాధ్యపడడంలేదు – అనేకానేక పనుల ఒత్తిడి కారణంగా! అయినా ఎక్కువ మంది చందాదారులు అడ్రస్ లేబిల్ మీది సంచిక సంఖ్య గమనిస్తూ చందా పొడిగిస్తున్నారు. అదీ 'రచన' చందాదారుల నిబద్ధత! – సం॥)*

నేను నవంబర్, 2012 'రచన' మాసపత్రికలో ప్రచురితమైన 'కర్పూరకేళి' అన్న నా కథకు చివర ప్రకటించిన కృతజ్ఞతలలో చేసిన లోపాన్ని సరిదిద్దుకుంటూ ఆ రచనను పునఃప్రచురణకు అర్హమైనదిగా భావించి ముద్రించిన సంపాదకులు 'రచన' శాయి గారికి నా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకుంటూ ఆ కథను చదివి ఆనందించి నాకు అభిమానపూర్వకంగా రూ. 516.00లు ప్రోత్సాహక బహుమతి అందజేసిన మద్రాసు నివాసి శ్రీమతి లీలగారికి, వారికి ప్రాతినిధ్యం వహించిన డా॥ ఎల్.మహేష్ కుమార్‌గారికి నా కృతజ్ఞతాభివాదాలు తెలుపుకొంటున్నాను.

*– సోమంచి వినయ భూషణ్ రావు (విశాఖపట్నం)*



## ఆహ్లాదకరం కథ!

# ఉత్తరం

మధ్యాహ్నం ఒంటిగంటయింది. ఆంధ్రా యూనిర్సిటీ టవర్‌క్లాక్ ఠంగున మ్రోగింది. గ్రంథాలయం రంగు రంగుల చీరలతోను, నీటుగ టాయిలెటై వచ్చిన విద్యార్థులతోనూ కళకళ లాడుతోంది. కొందరు ఆ యేడాదే క్రొత్తగా చేరిన విద్యార్థులు వరండాలో చేరి సన్‌డయల్ (సూర్యుని గమనాన్ని బట్టి కాలాన్ని తెలియజేసేది) వేపు వింతగా చూస్తున్నారు. లోపల హాలులో అమ్మాయిలు కూర్చున్న బెంచీల చుట్టూ రాను రాను జనసాంద్రత పెరుగుతోంది. అప్పటికి లైబ్రరీ కౌంటరు దగ్గర మాత్రం యింకా ఎవ్వరూ చేరలేదు.

అల్లంత దూరాన షష్ఠిపూర్తి మహల్ (విద్యార్థినుల విశ్రాంతి భవనం) మెట్లపై నుండి వస్తున్న విజయలక్ష్మిని చూసి రెండంగ లలో కౌంటరు దగ్గరకు చేరాడు సుబ్బారావు. తన వెంట తెచ్చిన పుస్తకాన్ని ఇచ్చేసి హాలులో ఏదో పుస్తకం ముందేసుకుని తిరుగ వేస్తున్నాడు. అప్పుడే లైబ్రరీలోకి వచ్చిన విజయలక్ష్మి దృష్టి కౌంటరు దగ్గర బల్లపై వున్న పుస్తకం మీద పడింది.

'ఎలిజబెత్ అండ్ ఎస్సెక్స్' అనే పుస్తకం తనకు చాలా అవసరమైనదవటం వలన వెంటనే అందుకుంది. త్వరత్వరగా హాలులోనికి నడిచి ఒక బెంచీ ముందు కూర్చుని తిరుగవేస్తోంది.

"ఒరేయి! పుస్తకం వెనక్కి తిప్పి చదువుతున్నావేమిట్రా?" అన్నాడు సుబ్బారావు ప్రక్కన చేరిన భాస్కర్.

"ఛా, వెధవగోల! నేనెలా యేడిస్తే నీకేవిట్రా?" అని విసుక్కు న్నాడు సుబ్బారావు. చల్లని గాలి వీస్తున్నాగాని అతని షర్టు తడిసిపోతూంది. గుండెలు బిగపట్టుకుని రెండు బెంచీలవతల కూర్చున్న విజయలక్ష్మి కేసి కళ్ళార్పకుండా చూస్తున్నాడు.

హఠాత్తుగ పుస్తకంలోనుండి క్రిందపడిన నీలం కాగితాన్ని

చిత్రకారుడు :

బాపు

(1961)



చేతిలోకి తీసుకొని చుట్టూ వొక్కసారి చూసింది విజయలక్ష్మి. వెంటనే ఆ కాగితాన్ని పుస్తకం మధ్యలో పెట్టి విప్పింది.

*లక్ష్మీ!*

ఒక్కసారిగ ఉలిక్కిపడింది విజయలక్ష్మి. చదవనా వద్దా అనుకుని చుట్టూరా మరొకసారి పరికించింది. ఇంతలో ఆ పుస్తకంలోని సంబోధన చూసి తిరిగి చదవటం మొదలుపెట్టింది.

*లక్ష్మీ!*

వాల్తేరు
బుధవారం

నీవు వ్రాసిన ఉత్తరమందినది. మనం కలసికొని చాలా రోజులయినదన్నావు గదూ? అవును! నేను కూడా చాలా

# పి.వి.ఎస్.రావు

విచారిస్తున్నాను. మరొక్క విషయం. దానిలో నీవు వ్రాసినదాన్ని చూస్తే నీకు నా పై విశ్వాసం పోతున్నట్లు తెలుస్తూంది. లేకపోతే, నేను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమించటం లేదని వ్రాయగలిగేదాని వేనా? అలా నీవు నీ హృదయాన్నికైనా సమాధానం చెప్పుకో గలవా? నిన్ను చూసిన మొదటి క్షణాన్నుండి నా హృదయంలో నీ రూపే నాట్యం చేస్తోంది. యూనివర్సిటీలో నిన్ను రోజూ చూస్తూనే వున్నాను. కాని నిన్ను కలసికొనుటకు వీలుపడుటలేదు. నీ ప్రతికదలికా నా మనస్సులో ఒక్కొక్క రాగాన్నాలాపిస్తూం టుంది. నిన్ను కలసికొనుటకై నేను కూడా ఎదురుచూస్తున్నాను. కాని నీవు వ్రాసినట్లు శనివారం ఫస్టు షోకి సరస్వతీ హాలులో కలసికొనలేను. కావున ఆదివారం సాయంకాలం అయిదు గంటలకు రామకృష్ణా మిషన్ దగ్గరకు వస్తావని ఆశిస్తున్నాను.

(మిగతా భాగం పత్రికలో చదవండి)

'జ్యోతి' రాఘవయ్యగారి స్మారక ఆహ్లాదకర కథల పోటీలో బహుమతి (₹1500/-) పొందిన కథ

# కొసమెరుపు

కల్కిపట్నం బస్సుస్టాండులో హైదరబాద్ వెళ్ళే నాన్‌స్టాపు బస్సు నిలబడి ఉంది – చాకిరేవులో గాడిదలా.

దాని పక్కన నిలబడి, నిలయ విద్వాంసులతో రాజకీయ, ఆర్థిక, సినిమా, క్రికెట్ పరిస్థితుల్ని సమీక్షించిన బస్సు డ్రైవరు బీడీ ఆఖరి దమ్ము గట్టిగా లాగి, దాన్ని కింద పడేసి చెప్పుతో నలిపి, దూకుడుగా వెళ్ళి తన సీటులో కూర్చుని, స్టీరింగు దగ్గర తలుపు జోరుగా లాగి, హారను మోగించాడు – రథాన్ని అధిరోహించిన వీరుడిలా.

'రైట్, రైట్' అంటూ గట్టిగా ఈల కొట్టి, బస్సు తలుపు మూస్తున్నాడు కండక్టరు.

ఇంతలో, "ఆపండాపండి" అని అరుస్తూ పరిగెత్తుకుంటూ వచ్చి, ఆ మూసుకుపోతున్న తలుపు మధ్య నుండి సుడిగాలిలా లోపలకు దూరి, ముందుకు తూలి పడిపోకుండా నిలదొక్కుకున్నాడు ఓ నూనూగు మీసాల కుర్రాడు, ఆయాసపడిపోతూ.

"ఇదేం ఎంట్రీ గురూ! సినిమా క్లైమాక్స్ సీను షూటింగు అనుకున్నావా? పడితే పచ్చడైపోదువు. అయినా, ఇది కాకపోతే కొంపలేంములుగుతున్నాయి. రేప్పొద్దున్న బస్సుకు వెళ్ళొచ్చు కదా!" అంటూ కసిరాడు కండక్టరు.

"నీదేంపోయింది... ఏదైనా అంటావు. నేను ఈ బస్సు అందుకోకపోతే నా కొంప మునగడం ఖాయం. ఎందుకంటే, నాకు రేప్పొదున్న ఇంజనీరింగు ఎంట్రెన్సు ఉంది" అంటూ భుజాన తగిలించిన బాగ్ తీసి చేత్తో పట్టుకుని, సీటు వెతుక్కుంటూ ముందుకు నడిచాడు ఆ కుర్రాడు.

కిక్కిరిసిన ఆ బస్సులో చిట్టచివర కిటికీ దగ్గర ఆఖరి సీటు తప్ప ఖాళీ లేదు.

మెల్లగా వెళ్ళి, అందులో కూలబడి ఇరుక్కుని, "అమ్మయ్య!" అనుకున్నాడు.

ఆ సీటు ఆర్.టి.సి. బస్సు సీటులా లేదు. ఇంజనీరింగు పూర్తిచేసాక అమెరికా వెళ్ళే విమానంలోని సీటులా అనిపించింది.

*బస్సు ఫుల్‌గా మందు కొట్టిన వాడిలా తుళ్ళుతూ, తూలుతూ బయలుదేరింది.*

✪ ✪ ✪

"బస్సు ప్రయాణం మహా బోరు" అంది కిటికీ తలుపు సగం మూస్తూ రమ్య.

"ఇంకా బయలుదేరనేలేదు. అప్పుడే బోరేంటే? ఓ! అర్థమైంది. నీ చెలికాడు చెంత లేడనా?" అంది కవ్విస్తూ, పక్కనున్న అరుణ.

"ఛీ! నోర్ముయ్యి"

ఇద్దరూ హైదరబాదులో కాలేజీ చదువు వెలగబెడుతున్నారు.

రెండో వైపు వెనుక వరుసలో కూర్చున్న గళ్ళచొక్కా, జీన్ పాంటు కుర్రాడు బద్ధకంగా ఒళ్ళు విరిచి, చుట్టూ చూసాడు.

ఆ చూపులు బస్సంతా తిరిగి తిరిగి, కాలేజీ అమ్మాయిల దగ్గరకు రాగానే ఆగాయి.

వాళ్ళను చూడగనే ఎక్కడలేని హుషారు వచ్చింది.

'ఈ బస్సు ప్రయాణం బోరుకొట్టదు' అనుకున్నాడు.

దువ్వెన తీసి జుట్టు దువ్వుకుని, కాలరు ఓ మారు ఎగరేసి సరిచేసుకున్నాడు.

వీళ్ళ ముందు సీట్లో, సెలవులకు అమ్మమ్మ ఇంటికి వెడుతున్న చిన్న పిల్లాడు, మెరుస్తున్న కళ్ళతో కిటికీ నుండి బయటకు చూస్తూ ఏనుగు ఎక్కినంత సంబర పడిపోతున్నాడు.

ఇంకో సీట్లో ఓ కొత్త పెళ్ళికొడుకు ఎదుటి సీటుకు కాళ్ళు తన్నిపెట్టి ఠీవిగా కూర్చున్నాడు. పక్కన కొత్త పెళ్ళికూతురు ఒదిగి ఒదిగి కూర్చుంది. బస్సు రొదలో సరిగమలు వినిపిస్తున్నాయి పెళ్ళికొడుక్కి. మధ్యమధ్య ఆ అమ్మాయి చెవిలో ఏదో అంటున్నాడు. ఆమె అతని వైపు చూస్తోంది కొత్తగా కొనుక్కున్న మొబైల్ ఫోనులా.

ఆ ఆర్.టి.సి. బస్సు ఆకాశవీధిలో తేలుతున్న మేఘాల పల్లకీలా పయనిస్తోంది.

✪ ✪ ✪

"ఏంటి పిన్నిగారూ! అమ్మాయితోపాటు బయలుదేరినట్టున్నారు" అంటూ పిచ్చాపాటీ మొదలెట్టింది మధ్య సీటు మంధర.

"అవునండీ! మా అమ్మాయికి ఈ మధ్యనే పెళ్ళయింది. అత్తారింటికి వెడుతోంది" అంది పక్క సీటు పార్వతమ్మ.

"కొత్త కాపురమన్నమాట... అయితే అమ్మాయి జాగ్రత్తగా ఉండాలి. రోజులు మంచివి కావు"

“ఏం! అలా అంటున్నారు?“

“నేననడమేంటండీ! ఇన్ని టీ.వీ సీరియల్స్, రోజూ పేపర్లో వార్తలు చూడట్లేదూ? అత్తగారు కోడల్ని పెట్టే బాధలు మీకు మాత్రం తెలీదా ఏమిటి?”

“అయ్యో! అలా అనకండి. మా వియ్యాలవారు చాలా మంచి వారు. మా అల్లుడు ఇంజనీరు. ఎంతో నెమ్మది. అమెరికాలో పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఇక్కడే ఉండిపోయాడు. కాణీ కట్నం తీసుకోలేదు”

“అదేమిటండీ! కట్నం తీసుకోలేదా? అయితే వాళ్ళు తప్పకుండా ఏదో పెద్ద ప్లానులోనే ఉండి ఉంటారు. మీరు మరీ జాగ్రత్తగా ఉండాలి. *'ఇంటింటి భాగోతం'* సీరియల్ చూడలేదూ? ఆ కోడలి బాధలు చూడలేకా, టీ.వీ. కట్టలేకా చచ్చాననంటే నమ్మండి”

“అందరూ అలాగే ఉంటారేంటండీ? ఇప్పుడు కాలం మారిపోయింది. మంచి అత్తగార్లు లేరంటారా?”

“ఆ! ఏం మంచి? మీరలాంటి ఆశలేం పెట్టుకోకండి. అత్త మంచంతా కోడల్లేనంత వరకే! నేను చెప్పేదేదో చెప్పాను. తరవాత మీ ఇష్టం”

“అంతేనంటారా? మా అమ్మాయి అసలే గారాబంగా పెరిగింది. పువ్వుల్లో పెట్టి పెంచాము. పైగా, ఈ కాలం అమ్మాయి కదా! చాలా దుడుకు. ఉద్యోగం చేస్తోంది. ఒక్క మాట పడదు. మాటకు మాట చెప్పేరకం” అంది అమ్మాయి తల్లి ఏడుపు గొంతుకతో.

“అయితే ఇంకా చిక్కు. కానీ మీరు కంగారు పడకండి. నేను మీకో సలహా చెప్తాను. మీరు రోజూ టీ.వీ.లో అన్ని సీరియల్స్ క్రమంతప్పకుండా చూడండి. మీ అమ్మాయిని అత్తవారింట్లో సీను మీకు ఫోనులో చెప్పమనండి. అప్పుడు ఎత్తుకు పై ఎత్తు ఎలా వెయ్యాలో మీరు సులువుగా చెప్పెయ్యచ్చు” అంది ఆ సీరియల్ స్పెషలిస్ట్.

ఆ అమ్మ రాగాలు పెంచింది.

“అమ్మా! ఏవిటే? ఆవిడేదో అనడం, నువ్వు ఏడవడం. ఆవిడకు మతి లేకపోతే, నీకూ లేదూ? ఏదీ జరగకుండానే ఎందుకీ రాద్ధాంతం” అని కూతురు తల్లి మీద చిరాకు పడ్డంతో, ఆ ఇద్దరు అమ్మల ఎపిసోడ్‌కు బ్రేక్ పడింది.

*బస్సు టీ.వీ. సీరియల్లా నిదానంగా సాగుతోంది.*

✪ ✪ ✪

“అవునూ! సెన్సెక్స్ ఒక్కసారి ఇంతలా ఎలా పడిందంటావు?” అని అడిగాడు బస్సులోంచి దూరంగా బయటకు శూన్యంలోకి చూస్తూ ఆనందరావు పక్కనున్న చాణక్యశర్మని.

“అమెరికాలో ఒబామాగారికి ఒళ్ళునొప్పులు. జపాన్ ప్రధానికి జ్వరం. ఫ్రెంచి ప్రెసిడెంటు పెళ్ళానికి పురుటి సమయం. ప్రపంచం ఇంత అల్లకల్లోలంగా ఉంటే సెన్సెక్స్ పడక ఛస్తుందా?” అన్నాడు ఆ షేరుమార్కెట్ నిపుణుడు.

“అయితే రాహుల్ గాంధీకి రాజకుమారి దొరికేదాకా మన గ్రహరాత మారదంటావా?”

“గ్రహాలంటే గుర్తుకొచ్చింది. 2012లో గ్రహాలన్నీ ఒక లైను లోకి వస్తాయట. అవే ఈ ప్రపంచానికి ఆఖరు ఘడియలంటున్నారు”

“ఇంకేం! అలా అయితే, ఉన్న షేర్లన్నీ అయినకాడికి అమ్మేసి ఏ బదరీనాథో, బాంకాకో వెళ్ళిపోతే మంచిదేమో? పుణ్యం, పురుషార్థం”

“కానీ అనుకున్నది జరక్కపోతే, వెనక్కి వచ్చాక స్టాక్ ఎక్స్చేంజి దగ్గర సోడాలమ్ముకోవాలి”

“చుట్టూ ఇన్ని ఘోరాలు జరిగి, పాపాలు పెరిగి పోతుంటే, కలికాలానికి అంతం ఆసన్నమైందంటే ఆశ్చర్యపోనక్కరలేదు” అంటూ నిట్టూర్చాడు ఓ పెద్దాయన.

ఇదంతా విన్న వెనక సీటు కాలేజీ అమ్మాయి, “ఏమేవ్! విన్నావా? 2012లో అంతా ఫినిష్ అంటున్నారు. ఇంక మనం పరీక్షలకు చదవడం ఎందుకు? దండగ... మానేద్దామా?” అంది ఆశగా.

“అంతలా ఆశ పడకు. నీకు తెలీదేమో! తప్పు లెక్కలవల్ల 2012లో అనుకున్నది 3012కు వాయిదా పడిందట. దయచేసి మీ కార్యకలాపాలతోపాటు చదువు కూడా కొనసాగించండి” – అంటూ, “మన హాస్టల్లో అందరికీ ఎస్.ఎమ్.ఎస్. వచ్చింది ఈ మధ్యనే” అంది అరుణ.

“అబ్బా! నీ దగ్గర ఎప్పుడూ ఓ మంచిముక్క ఉండదు. ఇలాంటి వార్తలే ఉంటాయి. ఇంక, ఆ వెనక సీటు హీరో చిరం

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఇంద్రగంటి శ్రీనివాస శాస్త్రి

# బీనాదేవీయం



## బీనాదేవి

ఎప్పటి నుంచో నాకు ఓ తీరని కోరిక...
ఓ అయిదు తరాల నవల రాయాలి...
ఓ మాగ్నమ్ ఓపస్!
బుచ్చిబాబుగారి
'చివరకు మిగిలేది' లాగా...
రావి శాస్త్రిగారి
'రత్తాలు - రాంబాబు' లాగా...
ఎలా ప్రారంభించాలి?
అన్ని తరాలు ఎలా ఊహించాలి?
ఆ అయిదు తరాలు మేమే
ఎందుక్కా కూడదూ!
ఊహ, కల్పన అవసరం లేదు.
మా అమ్మమ్మ మొదలు, మా మనవల
వరకూ అన్నీ తెలిసిన జీవితాలే!
మేము పెరిగిన వాతావరణం, ఉమ్మడి
కుటుంబాలు, ఆప్యాయతలు, విలువలు
ఇప్పుడు ఎలా ఏట్లో కలిసిపోయేయో,
డబ్బు మనిషిని ఎలా విషంగా
మార్చేసిందో ఈ తరానికి చెప్పాలి.
అవసరం కూడా!

అదే..... **బీనాదేవీయం!**

దీన్ని ఆటోబయోగ్రఫీ అనాలా???

**కాదు....!**

మనిద్దరి జీవితాలు, అనుభవాలు.
అవి నేర్పిన పాఠాలు, అంతే.
చెడు ఏమీ రాయలేదు.
ఎవర్నీ నొప్పించటం నా మతం కాదు.

"అంత పెద్ద పేరెందుకే... స్వంత డబ్బాఅంటే సరి... ఔనూ! నువ్వు ఆత్మకథ రాస్తావా? జోక్ ఆఫ్ ది సెంచరీ! సాడే తీన్ కథలు రాసి గొప్ప దాన్ననుకుంటున్నావా? ఏం బేహద్బీ!" – నరసింగరావు హేళన!

✪ ✪ ✪

"అంత పెద్ద పేరెందుకే. స్వంత డబ్బా అంటే సరి. ఔనూ! నువ్వు ఆత్మకథ రాస్తావా? జోక్ ఆఫ్ ది సెంచూరి! సాడే తీన్ కథలు రాసి నువ్వు గొప్పదాన్ననుకుంటున్నావా? ఏం బేహద్బీ!"

(మిగతా భాగం పత్రికలో చదవండి)

'కౌముది' (www.koumudi.net) వెబ్ మాసపత్రిక

మరియు

'రచన' మాసపత్రిక - సంయుక్త నిర్వహణలో

# కథల పోటీ - 2013

***బహుమతులు: పోటీకి వచ్చిన కథలలో ఉత్తమమైన 20 కథలకు ఒక్కొక్కదానికీ రూ. 1500/-***

***అత్యుత్తమ కథ (ఒక కథకి) రూ. 5000/-***

**రచయిత/త్రులకి సూచనలు**

- కథాంశం ఏదైనా - కుటుంబ సంబంధాలకి, మానవీయ విలువలకి, నవ్యతకి, సృజనాత్మకతకీ పెద్దపీట వేసే రచనల్ని ఆహ్వానిస్తున్నాం.
- ఇంతకు ముందు ఎక్కడా (ప్రింట్ పత్రికలలో కానీ, వెబ్ పత్రికలలో కానీ, వ్యక్తిగత బ్లాగులలో కానీ) ప్రచురితం కాని రచనలని మాత్రమే పోటీకి పంపించండి.
- ఇప్పటికే ఎక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు కూడా పోటీకి అర్హం కావు.
- పై అంశాలని ధృవీకరిస్తూ హామీపత్రం తప్పని సరిగా జతపరచాలి. హామీ పత్రం లేని రచనలు పరిశీలించబడవని గమనించగలరు.
- ప్రచురణకు అంగీకరించని వ్రాతప్రతులని త్రిప్పి పంపడం సాధ్యం కాదు. వాటి కాపీలు తీసి ఉంచుకోవడం మంచిది.
- రచనకు ఏ కలం పేరు వాడినా రచయిత/త్రి అసలు పేరు, పూర్తి చిరునామా తప్పని సరిగా వ్రాయాలి.
- పోటీలలో ఏ బహుమతి పొందిన కథనైనా, ఫలితాలు వెలువడిన తరువాత రచయిత/త్రి వెనక్కి తీసుకునే అవకాశం లేదని గమనించండి.
- వ్రాతలో కథ 10 పేజీలు మించకుండా ఉంటే మంచిది.
- పోటీ ఫలితాలు **www.koumudi.net** లోనూ, 'రచన' మాసపత్రిక (మే 2013 సంచిక) లోనూ ప్రచురించబడతాయి.
- బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
- బహుమతికి ఎంపిక కాని కథలలో కొన్నింటిని సాధారణ ప్రచురణకు తీసుకోవడం జరుగుతుంది.
- బహుమతి పొందిన కథలు 'కౌముది' వెబ్ పత్రికలోను, రచన మాసపత్రికలోను ప్రచురించబడతాయి.

**పోటీ కథలు మాకు అందవలసిన చివరి తేది: ఫిబ్రవరి 28, 2013 ఫలితాల ప్రకటన: మే 1, 2013**

**మీ రచనలు పంపించాల్సిన చిరునామా:** రచన మాసపత్రిక

1-9-286/2/P విద్యానగర్ , హైదరాబాదు 500 044

లేదా

**KOUMUDI, 4251 Escudo Ct, DUBLIN, CA-94568,USA**

**Email: editor@koumudi.net**

సూచన: ఇ -మెయిల్లో పంపించే కథలు యూనికోడ్ ఫార్మాట్‌లో పంపించండి.

**తెలుగు కథా రచనకి ప్రోత్సాహం – ఉత్తమ కథలకి సముచిత పురస్కారం**

## ఆహ్లాదకర కథ!

# హృదయ లాస్యం

'రంగథామ్'

"ప్రేమేగనక సంగీతం వల్ల వృద్ధయినట్లయితే, నాకు ఇంకా పాడి వినిపించండి - అంటున్నాడురా పాపం! ఈ భగ్న ప్రేమికుడు" అన్నాడు ఆనందరావు, షేక్స్పియర్ నాటకంలోని మొదటి పేజీలో మొదటి లైను చదువుతూ, కుర్చీలో వెనక్కి చేరబడి వింటున్న కృష్ణావతారంతో.

హాస్టల్లో రాత్రి భోజనమయ్యాక, చదువుకోడానికి పుస్తకాలు తీసిన బి.ఏ. మొదటి సంవత్సరం విద్యార్థులు ఆనందరావు, కృష్ణావతారం. ఇద్దరూ చిన్నప్పటి నుంచి కలిసి మెలిసి చదువుకుంటూ వచ్చిన వాళ్ళు. ప్రాణస్నేహితులు. కృష్ణావతారం ధనికుల కుటుంబంలోంచి వచ్చాడు. అతని ప్రాపుతో చదువుకుంటున్న బీద కుర్రాడు ఆనందరావు.

ఆనందరావు చిన్నప్పటినుంచీ అన్ని క్లాసుల్లో ఫస్టుగా వచ్చాడు. అటువంటి తెలివిగల కుర్రాడితో జతగా చదువుకుంటే తమ కుర్రాడు కూడా బాగా వృద్ధిలోకి వస్తాడనే ఆశతో రామస్వామిగారు తమ పుత్రుడైన కృష్ణావతారంతో బాటు ఆనందరావుని కూడా అన్ని ఖర్చులు తామే భరించి చదివిస్తున్నారు.

కాలేజీ హాస్టల్లో ఇద్దరూ కలిసి ఒక రూములో వుంటున్నారు. కృష్ణావతారం అంటే ఆనందరావుకి ఎంతో అభిమానం. అతని వలననే తాను ఈనాడు బి.ఏ. చదవగల్గుతున్నాడు. అతని మంచి చెడ్డల బాధ్యతలన్నీ రామస్వామిగారు తనపైన వేశారు.

(మిగతా భాగం పత్రికలో చదవండి)





చిత్రకారుడు :
బాపు
(1961)

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.